ప్రజాశక్తి
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 5
కర్నూలు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ సృజన, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూర్ జయరామ్

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై... పోరు...

- నేడు కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్
- వామపక్షాలు, పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరు సాగనుంది. శుక్రవారం కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ సమ్మెకు సిపిఎం, సిపిఐతో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి....

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయింది. రైతు, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవిని ఎరుగని రీతిలో 30 నుంచి 56 శాతం వరకు పెరిగాయి. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తోంది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతోంది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేట్ ఇన్స్యూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతోంది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తోంది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తోంది. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తోంది. తిరిగి 12 గంటల పని విధానం అమలులోకి తేవాలని ప్రయత్నిస్తోంది. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. రైతులు పండించిన పంటకు 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఎంఎస్‌పి చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర మొత్తం ఉత్పత్తి ఖర్చులు, కుటుంబ శ్రమ విలువపైన 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, 3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. హక్కుల కోసం పోరాడే వారిపై ఉపా లాంటి చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ ఒక్క కార్మికులు, ఉద్యోగుల సమస్యను పరిష్కరించడం లేదు. 50 లక్షల మందికి పైగా పని చేసే షెడ్యూల్ పరిశ్రమలు, సంస్థల్లో పని చేసే కార్మికులకు వేతనాలను సవరించడం లేదు. కార్మికుల సమస్యలపై చేస్తున్న ఆందోళనలను అణిచివేస్తోంది. కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతలను పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్న కోరికకు విలువ ఇవ్వడం లేదు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న చట్టాలను ఖాతరు చేయడం లేదు. ఈ కార్మిక, కర్షక ప్రభుత్వాల విధానాలపై కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ సమ్మెకు సిపిఎం, సిపిఐతో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి. బంద్ సందర్భంగా కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ ప్రాంగణంలో సభ నిర్వహించనున్నారు. అనంతరం జిల్లా పరిషత్ నుంచి రాజ్‌విహార్ కూడలి మీదుగా కలెక్టరేట్ వరకూ ప్రదర్శన నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రదర్శనలు, నిరసనలు చేపట్టనున్నారు. బంద్ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ నిర్వహించనున్నారు. లారీలు, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు కూడా నిలిపివేయనున్నారు. సమ్మె జయప్రదం కోసం ఇప్పటికే సన్నాహక సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించారు.

సమ్మెను జయప్రదం చేయాలి

ఈ సమ్మె సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలి. ఈ పరిస్థితుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలి. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అవలంభించే కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను కూడా సహించబోమని ఎలుగెత్తి చాటాలి.

- పిఎస్.రాధాకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు.

రైతులు స్వచ్ఛందంగా పాల్గొనాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రైతులు అప్పుల బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదు. రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలి. రైతులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలి.

- జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

వివాహ వేడుకలో సిఎం

- స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గురువారం కర్నూలులో పర్యటించారు. కోడుమూరు రోడ్డులోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కల్యాణ్ రెడ్డి వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఓర్వకల్లు విమానాశ్రయానికి వచ్చి అక్కడి నుంచి హెలీక్యాప్టర్ ద్వారా ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన బయల్దేరి ఫంక్షన్ హాల్‌కు చేరుకొని నూతన వధూవరులు పవన్ కల్యాణ్ రెడ్డి, కీర్తన రెడ్డిలను ఆశీర్వదించారు. అనంతరం వేదిక మీద ఉన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డి, వధూవరులు, వారి కుటుంబ సభ్యులను పేరు పేరున పలకరించి వారితో గ్రూప్ ఫొటో దిగారు. వివాహ వేడుక అనంతరం ముఖ్యమంత్రి హెలిప్యాడ్ చేరుకొని ఓర్వకల్లు విమానాశ్రానికి, అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కల్యాణ్ రెడ్డి వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీలు రామ సుబ్బారెడ్డి, మధుసూదన్, కర్నూలు మేయర్ బివై.రామయ్య, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ విజయ మనోహరి, కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ.మోహన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నాయకులపై నిర్బంధం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనువడి వివాహ నిమిత్తం కర్నూలుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా పోలీసులు నిర్బంధం ప్రదర్శించారు. ఆవాజ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, నాయకులకు పోలీసులు ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఎక్కడికి పోకూడదని హుకుం జారీ చేశారు. కర్నూలులో ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ఎండి.షరీఫ్, నగర కమిటీ సభ్యులు ఇంతియాజ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నగర అధ్యక్షులు అమర్, ఎమ్మిగనూరులో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, వీరేష్, ఆలూరులో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన ఉపాధ్యక్షులు గోవర్ధన్, నాయకులు మల్లికార్జున షఫీ, ఆదోనిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులుకు ముందస్తు నోటీసులు ఇచ్చారు.

నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

దేశ రక్షణకు...

కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

- రాష్ట్రంలో వైసిపి, టిడిపి ఆర్థిక విధానాల్లో మార్పు లేదు
- ఆత్మీయ సమ్మేళనంలో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం
- సిపిఎం ఆధ్వర్యంలో సన్మానం

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

దేశ రక్షణకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ఉమ్మడి జిల్లా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు సి.రామచంద్రయ్య అధ్యక్షత వహించారు. సురవరం సుధాకర్ రెడ్డితో పాటు ఆయన సతీమణి విజయలక్ష్మి, చిన్న కుమారుడు కపిల్ సురవరం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడారు. దేశంలో ప్రకృతిని విపరీతంగా విధ్వంసం చేస్తున్నారని తెలిపారు. సామ్రాజ్యవాదం కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిందని, తాగడానికి నీళ్ల, తినడానికి తిండి లేదని తెలిపారు. దేశంలో సంపద 70 శాతం 100 కుటుంబాల చేతుల్లోనే ఉందని చెప్పారు. బట్టల మూట నెత్తిన పెట్టుకొని గుజరాత్ నుంచి బట్టలు అమ్మడానికి అంబానీ వాళ్ల నాన్న వచ్చారని, అలాంటి వారు ఈ రోజు రూ.వేల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఈ రోజుకు 87 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్నారని, అంతమంది నిరుపేదలు ఎక్కడి నుంచి పుట్టుకొస్తున్నారని, అర్థాకలితో అలమటిస్తున్నారని తెలిపారు. విలాసవంతమైన భవనాలు, ఆస్తులు పెరగడం వల్ల దేశం అభివృద్ధి చెందదని, ఇలాగే చేస్తూ వెళ్తే కొన్ని రోజులకు బహుళ అంతస్తులు, భవనాలు మాత్రమే మిగులుతాయని చెప్పారు. దేశంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరుగుతోందని, ఒక వర్గాన్ని ఇంకో వర్గం నాశనం చేయడం, దోచుకోవడం చేస్తున్నాయని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలు బిజెపి అమలు చేస్తోందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు, ఎర్రజెండా మాత్రమే పీడిత ప్రజలకు, దేశానికి రక్షణ ఇవ్వగలవని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు నిజమైన ప్రత్యామ్నాయ విధానాలని, ప్రజల పోరాటాలకు తమ వంతు కృషిగా ఉద్యమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఎన్నికల్లో బిజెపి గెలవడం అంత సులువుగా లేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో వైసిపి, టిడిపి ఆర్థిక విధానాలు ఒక్కటేనని, ఎవరి స్వార్థ రాజకీయాలు వారికి ఉన్నాయని, కేంద్రంలో ఉండే బిజెపితో అంటకాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎర్రజెండా అభివృద్ధికి, పోరాటాలకు బాసటగా నిలవాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డికి జిల్లాలో ప్రముఖమైన ముద్ర ఉందని, ఎన్నో ఉద్యమాలకు ఆయన తలమానికంగా నిలిచారని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలు, ఆలోచనలతో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమాలు చేపడతామని చెప్పారు. ప్రజా ఉద్యమాలతో ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, పిఎస్.రాధాకృష్ణలు సురవరం సుధాకర్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులను శాలువా, పులమాలతో సన్మానించారు. జనసేన పార్టీ కర్నూలు అసెంబ్లీ నాయకులు హర్షద్ మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీల్లో సురవరం ఒక గొప్ప యోధుడు అలాంటి వ్యక్తిని కలుసుకోవడం శుభపరిణామమని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, మనోహర్ మాణిక్యం, రసూల్, రామకృష్ణా రెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నాయకులు జగన్నాథం, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప, చంద్రశేఖర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సిపిఎం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న సురవరం

డ్రైవర్స్ కాలనీలో నీటి ట్యాంకర్ వద్ద నీటి కోసం గుంపులుగా జనం

డిప్యూటీ మేయర్ వార్డులో నీటి కటకట : సిపిఎం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగర డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక సొంత 36వ వార్డులోని డ్రైవర్స్ కాలనీలో గత రెండు వారాలుగా నీటి కట కట ఏర్పడిందని సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ డ్రైవర్స్ కాలనీలో తాగేందుకు మంచినీళ్లు లేక ట్యాంకర్ వద్ద కుస్తీ పడుతూ ప్రజలు ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు. అదే దారిన రోజు వెళుతున్న డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుకకు సమస్య కనపడకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. వేసవికాలం ప్రారంభం కాకముందే కల్లూరు శివారు కాలనీలకు నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. చాలా కాలం నుండి సిపిఎంగా కల్లూరు కాలనీలలో, శివారు కాలనీలలో రోజు తాగేందుకు మంచినీళ్ళు ఇవ్వాలని, రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఆందోళనలు చేస్తూనే ఉన్నామన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యేలు అదిగో ఇదిగో అని మాయ మాటలు చెప్పడమే తప్ప కర్నూలు కార్పొరేషన్‌లో కలిసి 25 సంవత్సరాలవుతున్నా కల్లూరు కాలనీ ప్రజలకు రోజు తాగేందుకు నీళ్ళు ఇవ్వడం లేదని విమర్శించారు. తక్షణమే కమిషనర్ స్పందించి డ్రైవర్స్ కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేదంటే కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.ప్రభాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటీస్ విధానం దారుణం : యుటిఎఫ్

ప్రజాశక్తి - మద్దికెర : రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల కోసం ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ-2024 నోటిఫికేషన్‌కు సంబంధించిన జిఒ 40లో అప్రెంటీస్ విధానాన్ని తీసుకురావడం దారుణమని యుటిఎఫ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎంజి.నాగరాజు, మండల ఆర్థిక కార్యదర్శి విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. గురువారం జీవో ప్రతులను బిఇడి నిరుద్యోగులతో కలిసి వారు దహనం చేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ జిఒ 40ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘ నాయకులు శ్రీకాంత్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

జిఒ ప్రతులను దహనం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

నేడు సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నేడు దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, రైతు సంఘాలు కోరాయి. సమ్మె జయప్రదం కోరుతూ గురువారం కార్మిక కర్షక భవన్‌లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన రైతు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులన్నీ హరించి వేశారన్నారు. కార్మిక హక్కుల సాధన, రైతు సమస్యల పరిష్కారం కోసం నేడు జరిగే బంద్‌లో కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు న్యూసిటీ, ఓల్డ్ సిటీ కమిటీల కార్యదర్శులు సాయి బాబా, విజయ్, జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు భాస్కర్, రైతు సంఘం నాయకుడు రవి యాదవ్, ఎఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో.. : నేడు జరుగు రవాణా సమ్మెలో మోటర్ ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు కోరారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో హైర్ బస్ డ్రైవర్ల సమక్షంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని హైర్ బస్ డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకుడు యు.శ్రీనివాసులు అధ్యక్షతన కొనసాగించారు.

నేడు ఆటోలు బంద్ : భారత న్యాయ సాంఘిక 2023 చట్టంలోని 106/1, 2 సెక్షన్లను రద్దు చేయాలని నేడు జరిగే జాతీయ రవాణా రంగ సమ్మెలో భాగంగా ఆటోల బంద్ చేపడుతున్నట్లు ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, ఎఐటియుసి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఐఎఫ్‌టియు నాయకులు మనోహర్, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, మహమూద్, రవి, హుస్సేన్ వలి, కిట్టు, భాస్కర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు ఈ సమ్మెకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. **వెల్దుర్తి :** ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు, మేధావులు, లౌకికవాదులు, వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు కోరారు. వెల్దుర్తి పట్టణంలోని మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సిఐటియు మండల నాయకులు రాజు, రాముడు, గోపాల్, రైతు సంఘం నాయకులు హరికృష్ణ, శాంతన్న, దశరథ్, మోటార్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు రాముడు, వెంకట్ రాముడు, వెంకటేష్, మహేష్, సలాం, హమాలీ వర్కర్స్ నుండి మరెన్న, చిన్న ఏసు, విఆర్ఎల సంఘం మండల అధ్యక్షుడు అయ్యస్వామి, బాషా, వివోఎ, సివిల్ సప్లై హమాలీ నాయకులు పాల్గొన్నారు. **కర్నూలు కలెక్టరేట్ :** మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీటు ప్రకటించాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టీ యు నగర అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ కోరారు. కర్నూలు నగరంలోని గోకారి భవనం ముందు సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. రవి, ఈశ్వరయ్య, సమీర్, రాజు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

జెఈఈ మెయిన్స్‌లో టౌన్ మోడల్ విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కర్నూలు నగరంలోని టౌన్ మోడల్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సి.సుంకన్న గురువారం తెలియజేశారు. ఈ పరీక్షల్లో ఏడు మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో మౌలాలి, అరవింద్, సూర్య ప్రకాష్ నాయక్, హర్షవర్ధన్, ఉషా, మహేష్‌లను ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కె.చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు కర్నూలు-కోడుమూరు రోడ్డు మార్గంలో ఉన్న కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌కు గురువారం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ దగ్గర సిఎంను జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సిఎంను కలిసిన తెర్నేకల్లు సురేందర్ రెడ్డి

కర్నూలుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ దగ్గర కర్నూలు జిల్లా జగనన్న సచివాలయాల కోఆర్డినేటర్ తెర్నెకల్ సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న తెర్నేకల్ సురేందర్ రెడ్డి

సిఎం జగన్‌మోహన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌పి

సైకిల్ యాత్ర చేస్తున్న టీజీ భరత్

ప్రజలకు అండగా భరోసా యాత్ర

- టిడిపి కర్నూలు ఇన్‌చార్జి టి.జి భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పదేళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్న కర్నూలు ప్రజలకు అండగా ఉండేందుకు భరోసా యాత్ర ప్రారంభించినట్లు టిడిపి కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని పెద్దమార్కెట్ వద్ద శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆయన సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ నగర వీధుల్లో సైకిల్ తొక్కారు. సంస్కృతం పాఠశాల వద్ద టిజి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కర్నూల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజలకు సరైన పాలన అందక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కర్నూల్ ప్రజల కోసం తమ టిజివి సంస్థల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామనితెలిపారు. ప్రజలకు శుద్ధమైన నీరు అందించాలన్న ఉద్దేశంతో టిజి వెంకటేష్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశామని చెప్పారు. అయితే ఈ ఐదేళ్లలో కరెంటు, నీళ్లు అందించడంలో తమకు పాలకులు, అధికారుల నుండి సరైన సహకారం అందలేదన్నారు. అందుకే పలు చోట్ల ఉచిత వాటర్ ప్లాంట్ల నిర్వహణకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజలకు అందించే మినరల్ వాటర్ ప్లాంట్ల విషయంలో సైతం సమస్యలు సృష్టించారని చెప్పారు. ఈ విషయాలన్నీ ప్రజలు గుర్తించాలని కోరారు. తాను అధికారంలోకి రాగానే ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, రాయలసీమ ఎలక్షన్ కన్వీనర్ పవన్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగుల స్పందన రద్దు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పరిపాలన కారణాల వల్ల ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించాల్సిన ఉద్యోగుల స్పందన కార్యక్రమాన్ని నేడు రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగస్తులు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రెండోరోజూ నిరసన

- నల్లబ్యాడ్జీలతో ఉద్యోగ జెఎసి నిరసన

ప్రజాశక్తి - ఆదోని

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు రెండోరోజూ నిరసన చేపట్టారు. గురువారం ఆదోని పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు ఎపి ఎన్జిఒ, ఉద్యోగ జెఎసి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి ఎన్జిఒస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల 12వ పిఆర్సిలోని మధ్యంతర భృతి 30 శాతం తక్షణమే చెల్లించాలని కోరారు. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. 1న జీతాలు తీసుకోలేని పరిస్థితిలో ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను, సిపిఎస్ వారికి డిఎ అరియర్స్ 90 శాతం నగదుగా చెల్లించాలని కోరారు. జిపిఎఫ్, ఎపి జిఎల్ఐ, సరెండర్ లీవ్ మెడికల్ బకాయిలను చెల్లించకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఎస్ కార్డున్న ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించాలన్నారు. అనంతరం పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు యూసఫ్ బాషా మాట్లాడారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎపి ఎన్జిఒస్ ఉపాధ్యక్షులు షేకన్న, నాయకులు మల్లికార్జున రెడ్డి, ఉషారాణి, ఉద్యోగులు వెంకటేశ్వర్లు, సరస్వతి, సునీత, దీప, బజారి ఉన్నారు.

బ్రిటన్ ప్రధాని సతీమణికి పీఠాధిపతుల ఆశీస్సులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు బ్రిటన్ ప్రధాని రిషి సునక్ సతీమణి అక్షతా సునక్‌కు ఆశీస్సులు అందించారు. గురువారం నంజనగూడ శ్రీరాఘవేంద్రస్వామి పరిధిలోని కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో జయనగర్ మఠంలో గల రాఘవేంద్రస్వామి మృత్తికా బృందావనాన్ని ఆమె తన పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి దర్శించుకున్నారు. ఆమె తండ్రి ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, తల్లి సుధా నారాయణ మూర్తికి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పసుపు కుంకుమ, మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.

'క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం'

సూచనలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - ఆదోని

క్షయ (టిబి) వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని ఎంఒలు డాక్టర్ హర్షిక, డాక్టర్ అనిల్ సాగర్, డాక్టర్ మహేష్ బాబు, డాక్టర్ షాహీదా బేగం తెలిపారు. గురువారం పట్టణంలోని ఇందిరా నగర్, హవన్న పేట, శంకర్ నగర్ మ్యాక్ సెంటర్‌లో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిబి రోగులను పరీక్షించి వారికి మ్యాక్ సెంటర్ నుంచే మందులు ఇస్తారన్నారు. రెండు వారాలపాటు దగ్గు ఉంటే టిబిగా అనుమానించాలని తెలిపారు. టిబి ఉన్న వ్యక్తికి ఉదయం, సాయంత్రం జ్వరం వస్తూ ఉంటుందన్నారు. బరువు తగ్గడం, శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉండడం, రక్తపు ధారలతో కూడిన గళ్ల పడడం తదితర లక్షణాలు ఉన్న వారు ఉదయం తీసిన గళ్లను తీసుకొస్తే నిర్ధారణ కోసం పరీక్షకు పంపుతామని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకూ బిసిజి వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఎంపిహెచ్ఒ బాబురాజు, టిబిహెచ్‌విలు సుబ్బమ్మ, లలిత, మ్యాక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ఆదోని : అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ ఎస్ఐ గోపాల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. ఆదోని రైల్వే స్టేషన్‌లో కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి దిగి వెళుతున్న వాల్మీకి నగర్‌కు చెందిన కుమార్, శంకర్ నుంచి 384 ప్యాకెట్ల మద్యం పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తామని వెల్లడించారు. కర్ణాటకలోని రాయచూరులో కొనుగోలు చేసి ఆదోనిలో విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్ల విస్తరణ లేనట్టేనా..?

- సిఎం హామీ అమలుపై స్పష్టమైన సమాధానం ఇవ్వని ఆర్థిక మంత్రి
- రోడ్లు ఇరుకువుతున్నా పట్టించుకోని అధికారులు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో రోడ్లు వెడల్పు చేయించి పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని పాలకులు చెబుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారినా, ఎమ్మెల్యేగా ఎవరు ఎన్నికైనా పట్టణాభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

పట్టణంలోని రోడ్ల విస్తరణ కోసం రూ.60 కోట్ల నిధులు ఇవ్వాలని గతేడాది జులైలో ఆదోనికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కోరారు. ఆదోని రోడ్ల విస్తరణకు రూ.60 కోట్లు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి ఏడాది గడిచినా ఇంతవరకు నయా పైసా కూడా మంజూరు కాలేదు. ఇటీవల ఆదోని నియోజకవర్గ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వద్ద ఈ విషయం ప్రస్తావించగా... రోడ్ల విస్తరణలో భూసేకరణ ఆలస్యమవుతోందని చెబుతూనే నిధుల విషయంపై దాటవేశారు. దీనిని బట్టి చూస్తుంటే ఇక ఇప్పట్లో ఆదోనిలో రోడ్ల విస్తరణ జరగదని తెలుస్తోంది. ఇక వర్షాకాలంలో నీరు పోయేందుకు కూడా అవకాశం లేకపోవడంతో... వర్షపు నీరు మొత్తం రోడ్లపై నిలబడుతోంది. వర్షపు నీటిలోని ప్రయాణం చేసిన పరిస్థితి ఉంది.

ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఇరుకైన రోడ్లు

పట్టణంలో మున్సిపల్ మెయిన్ రోడ్డు, పిఎన్ రోడ్డు, చిన్న మార్కెట్ రోడ్డు పూర్తి ఇరుకుగా మారాయి. ఆయా రోడ్లలో కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీల్లేకుండా పోయింది. ఈ రోడ్లను విస్తరణ చేసేందుకు గత 15 ఏళ్ల నుంచి అధికారులు, పాలకులు కసరత్తు చేస్తూనే ఉన్నారు. నేటి వరకు అది ఫలించడమే లేదు. కనీసం పట్టణంలోని రెండు రోడ్లయినా విస్తరించాలని, ఇందుకోసం రూ.54 కోట్లు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించి ఏడాది అయినా, మంజూరుకు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినా పనులు మాత్రం జరగడం లేదు. ఫలితంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే మున్సిపల్ మెయిన్ రోడ్డు గుండానే బళ్లారి, సిరుగుప్ప, రాయచూర్, మంత్రాలయం వంటి ప్రాంతాలకు వాహనాలు వెళ్లాల్సి ఉంది. ఆ రోడ్డు గుండానే వ్యవసాయ మార్కెట్ యార్డుకు సరుకులు తరలుతున్నాయి. ఉదయం పూట పాత బస్టాండ్ కూడలిలో వాహనాలు నిలిచి ఆ ప్రాంతమంతా రద్దీగా మారుతోంది. ప్రత్యామ్నాయంగా రోడ్డు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు 80 అడుగులు, ఎమ్మిగనూరు టర్నింగ్ నుంచి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వరకు 100 అడుగులు, ఎమ్మిగనూరు టర్నింగ్ నుంచి కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డు వరకు 80 అడుగులు రోడ్లు వెడల్పు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆక్రమణల కారణంగా రోడ్లు ఇరుకుగా మారాయి.

పెరిగిన వాహనాలు

పట్టణంలో సుమారు రెండున్నర లక్షలకు పైగానే జనాభా ఉంది. రోజూ చుట్టుపక్కల ప్రాంతాల వారు, ఇతర వ్యాపార ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. ఈ కారణంగా వాహనాలు వాడే సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది. కనీసం బైకులు నిలుపుకునేందుకు కూడా స్థలం లేకపోవడంతో రోడ్ సైడ్ నిలిపి పోలీసు కేసులు పెట్టించుకుంటూ జరిమానాలు చెల్లించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

అమలుకాని ముఖ్యమంత్రి హామీ

పట్టణంలో రోడ్లు వెడల్పుకు రూ.60 కోట్లు కేటాయిస్తున్నామని గతేడాది జులై 6న ఆదోని పర్యటనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఏడాది గడిచినా అమలుకు నోచుకోకపోవడంతో అధికారుల అలసత్వం తేటతెల్లమవుతోంది. మున్సిపల్ మెయిన్ రోడ్డు నుంచి రోడ్డు మహాత్మ గాంధీ రోడ్డు 1.20 కిలోమీటర్ చొప్పున వెడల్పు చేసేందుకు అధికారులు కొలతలు వేశారు. అమోదం చాలకపోవడంతో రికార్డులకే పరిమితమైంది. రోడ్డు వెడల్పు 60 అడుగులు చేయాలని అందులో ఉందని అధికారులు చెబుతున్నారు. దీనికోసం రూ.60 కోట్లు అవసరం ఉందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు.

రోడ్లు వెడల్పు చేసి అభివృద్ధి చేయాలి

- ఈరన్న, పట్టణ పౌర సంఘాల సమైక్య కన్వీనర్, మాజీ కౌన్సిలర్

రోడ్లు ఇరుకుగా ఉండడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదోనికి ప్రక్క రోడ్డు లేకపోవడం వల్ల పట్టణం గుండానే భారీ వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. ఆక్రమణకాంతమైన లింక్ రోడ్లు వెడల్పు చేసి పట్టణ అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సందర్భంగా రోడ్లు వెడల్పు చేస్తామని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి నిలబెట్టుకోవాలి. అధికారులు నిర్లక్ష్యం చేస్తే పురవాసులతో కలిసి ఆందోళన నిర్వహిస్తాం.

రోడ్ల వెడల్పుకు ప్రతిపాదనలు

- రఘునాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆదోని

పట్టణంలోని పిఎన్ రోడ్డు, మున్సిపల్ మెయిన్ రోడ్డు వెడల్పుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఇప్పటికే మెజర్మెంట్ పూర్తి చేసి రికార్డులు ప్రభుత్వానికి పంపాం. గణేష్ సర్కిల్ నుంచి మున్సిపల్ రోడ్డు వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డు వెడల్పుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చింది. నిధులు రాగానే నష్టపరిహారం అందించి రోడ్ల వెడల్పుకు చర్యలు తీసుకుంటాం.

ముఖ్యమంత్రి పర్యటనతో

తహశీల్దార్ కార్యాలయం ఖాళీ

ప్రజాశక్తి- దేవనకొండ


అధికారుల్లేక వెలవెలబోతున కుర్చీలు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఖాళీ అయింది. గురువారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడి వివాహానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కర్నూలు నగరానికి వచ్చారు. ఈ నేపథ్యంలో దేవనకొండ తహశీల్దార్ కార్యాలయం అధికారులు లేక వెలవెలబోయింది. తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ కార్యాలయానికి రాకపోవడంతో వారి కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సైతం ఆలస్యంగా విధులకు వచ్చారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు చేసేదేమీ లేక వెనుదిరిగి వెళ్లారు.

అందని రేషన్ బియ్యం

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని విరుపాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మజరా గ్రామం బొలగోటి గ్రామంలోని పేదలకు నాలుగు నెలలుగా రేషన్ బియ్యం అందడం లేదు. గురువారం గ్రామస్తులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వాహనాలను ప్రవేశపెట్టి ఇంటింటికీ రేషన్ అందిస్తోందని తెలిపారు. కొన్ని లక్షల మంది పేదల కడుపు నింపుతున్న రేషన్ బియ్యం తమకు అందడం లేదని వాపోయారు. విరుపాపురం పంచాయతీ పరిధిలో ఉన్న మజరా గ్రామం బొలగోటిలో గత నాలుగు నెలల నుంచి రేషన్ బియ్యం అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న గ్రామస్తులు

హక్కులను హరించడం తగదు

- ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

రాజ్యాంగం ప్రజా, విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు కల్పించిన హక్కులను హరించడం తగదని చెరువు సాధన కమిటీ కన్వీనర్ ఎం.తాహేర్ వలీ, ప్రజాసంఘాల నాయకులు నాగరాజు, శ్రీనివాస్, వీరేష్, సూర్య, ఉదయ్, నవీన్, తిరుమలేష్, అనిల్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి కర్నూలు పర్యటన నేపథ్యంలో నాయకులకు పోలీసుల ద్వారా నోటీసులు జారీ చేయడం దారుణమని ఆదోనిలోని అంబేద్కర్ విగ్రమం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరుద్యోగ, విద్యార్థి సమస్యలపై నిరంతరం కృషి చేసే ప్రజా సంఘాల నాయకులకు ముందస్తు నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యను మానుకోవాలని హితవు పలికారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులకు ప్రజలు స్వచ్ఛందంగా వినతులు ఇచ్చేందుకు స్వేచ్ఛను కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 'సిద్ధం' అనే బ్యానర్లు వేసుకున్న ముఖ్యమంత్రి రాజ్యాంగ హక్కులు కాలరాయటానికి సిద్ధమయ్యారని విమర్శించారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా చాలీచాలని పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయటమేనని మండిపడ్డారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కోరారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీసుల ద్వారా ముందస్తు అరెస్టులు, నోటీసులు జారీ చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం ఆలోచించుకోవాలని అన్నారు. విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు రవి, తేజ, వెంకటేష్, మహేష్, బాలు, రామేష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఎరిగేరిలో బాధితులకు స్థలాల కేటాయింపు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఎరిగేరి గ్రామంలో గురువారం ఉత్కంఠ పరిస్థితుల మధ్య బాధితులకు స్థలాలను కేటాయించారు. వివరాలిలా ఉన్నాయి... 2006లో అప్పటి ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 295 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఇప్పటి నుంచి వివిధ కారణాల వల్ల స్థలాలను చూపించకపోవడంతో బాధితులు నిరాశకు గురయ్యారు. ఈ సమస్యను ప్రస్తుత ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులతో చర్చించి గతంలో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు స్థలాలు చూపించేలా చర్యలు తీసుకున్నారు. అక్కడ ఉన్న ముళ్ల కంపలను తొలగించి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయించారు. అందులో భాగంగా లబ్ధిదారులందరికీ స్థలాలు కేటాయించడానికి స్థానిక నాయకులతోపాటు రెవెన్యూ సిబ్బంది వచ్చారు. అంతలోనే లాయర్ ఆ ప్రాంతానికి రావడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. ఈ స్థల వివాదం కోర్టులో ఉందని తెలపడంతో బాధితులు ఆగ్రహానికి గురయ్యారు. ఎన్నో రోజులకు ఇంటి పట్టాలు ఉన్న వారందరికీ ఇళ్ల స్థలాలు చూపిస్తుంటే కోర్టులో వివాదం ఉందని చెప్పడం సమంజసం కాదని బాధితులందరూ ఆగ్రహించడంతో వేనుదిరిగి వెళ్లిపోయారు. 'మిమ్మల్ని ఎవరు పంపించారో... వాళ్ల దగ్గరకు వెళ్లి మాట్లాడుకోండి' అని చెప్పడం బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేస్తున్నామని సర్పంచి గోవిందు, నాయకులు వెంకటరామ్ రెడ్డి, నీలకంఠ రెడ్డి, ధర్మన్న పేర్కొన్నారు.

స్థలాల కోసం వచ్చిన బాధితులు

లాయర్‌తో వాదిస్తున్న వెంకటరామిరెడ్డి

స్వయం సహాయక సంఘాల సమస్యలు పరిష్కరించాలి

- శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నిర్మల - మెప్మా పీడీకి వినతి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

స్వయం సహాయక సంఘ సభ్యుల సమస్యలు పరిష్కరించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, స్వయం సహాయక గ్రూపుల సంక్షేమ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు కెఎస్.పద్మ కోరారు. గురువారం మెప్మా పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 25 ఏళ్ల నుంచి మహిళలందరూ ఐకమత్యంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకొని పొదుపులు, బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం 'సున్నా' వడ్డీ అమలు చేస్తామని చెప్పి దీనిని రూ.3 లక్షలకు మాత్రమే పరిమితం చేసిందని చెప్పారు. తీసుకున్న రుణం మొత్తానికి 'సున్నా' వడ్డీ వర్తింపజేయాలని కోరారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పేరుతో బ్యాంకుల్లో లక్షల రూపాయలను పెట్టుకుంటున్నారని తెలిపారు. అది చాలదన్నట్లు పొదుపు చేసుకున్న రుణాల నుంచి డ్రా అంతర్గత రుణాల కోసం చేసుకొని ఇవ్వడం లేదని చెప్పారు. అలాగే లోన్ ఇచ్చిన ప్రతిసారీ సర్వీస్ చార్జీల పేరుతో వేల రూపాయలను పొదుపు ఖాతా నుంచి తీసుకుంటున్నారని తెలిపారు. ఇన్స్యూరెన్స్ పేరుతో సభ్యులను బలవంత పెట్టి కట్టిస్తున్నారని చెప్పారు. అభయహస్తం పేరుతో చాలామంది సభ్యులు డబ్బులు కట్టారని తెలిపారు. వారికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే వారు కట్టిన డిపాజిట్లను ఇప్పించాలని, అలాగే స్కాలర్‌షిప్‌లను, పెన్షన్లను ఇప్పించాలని కోరారు. అలాగే శ్రీనిధి పేరుతో లక్షల రూపాయలు డిపాజిట్ల కింద సమృద్ధి పొదుపులు కట్టించుకున్నారని తెలిపారు. 2018 సంవత్సరం నుంచి ఇప్పటికీ శ్రీనిధి రుణాల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. సమృద్ధి పేరుతో కట్టించుకున్న డిపాజిట్లను తిరిగి ఇప్పించలేని అకౌంట్స్ ఓపెన్‌గా ప్రకటించాలని కోరారు. శ్రీనిధి లోన్లు మంజూరు చేయాలని, అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్న పొదుపు సంఘాల మహిళలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రూపు సభ్యులకు ఎస్‌హెచ్‌జి నిబంధనలపై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, పొదుపు డబ్బులు అంతర్గత రుణాలకు ఉపయోగించుకునేందుకు అభ్యంతరాలు ఉండరాదని కోరారు. రుణాల మంజూరు సమయంలో ఇన్స్యూరెన్స్ డిపాజిట్లు కట్టిస్తున్న బ్యాంక్ అధికారులపై చర్య తీసుకోవాలని తెలిపారు. ఎవరి దగ్గరైనా వారి అంగీకారంతో కట్టించుకుంటే బాండ్స్ వెంటనే అందించాలని కోరారు. బ్యాంక్ ప్రాసెసింగ్ చార్జీలు రద్దు చేయాలని, సున్నా వడ్డీ పథకాన్ని రుణం మొత్తానికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అభయహస్తం కట్టిన వారికి పెన్షన్లు అందించాలని, నెలనెల జరిగే ఎస్ఎల్ఎఫ్ సమావేశాలలో మహిళలకు అవగాహనకు తోడ్పడే సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. గతంలో మాదిరి విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, చనిపోయిన వారికి ఇన్స్యూరెన్స్, వృద్ధులకు అభయహస్తం ఆరోగ్య సహాయం తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీనిధి రుణాలు, టిఎల్ఎఫ్ అకౌంట్స్ పారదర్శకంగా సభ్యులందరీ ఆమోదానికి పెట్టాలని తెలిపారు. జగనన్న మార్ట్‌లకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన లోన్లు మంజూరు చేయాలని, కార్పొరేట్ కంపెనీల దగ్గర కొనుగోలు చేయాలన్న నిబంధనలను ఎత్తివేయాలని కోరారు. అవినీతికి పాల్పడుతున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ గ్రూపునకు సంబంధించిన పుస్తకాలు ఆ గ్రూప్ లీడర్ దగ్గర ఉండాలని తెలిపారు. నిబంధనల ప్రకారం గ్రూప్ లీడర్లు మారుతూ ఉండాలని, ఆర్‌పిలు, విఒఎలకు అదనపు పనులను కేటాయించరాదని డిమాండ్ చేశారు. రేవతి, నజియా, షేకున్, కుమారి, కృష్ణవేణి, పర్వీన్, రాధా, కవిత పాల్గొన్నారు.

మెప్మా పీడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థిపై ప్రిన్సిపల్ దాష్టీకం

- చేతి వేలు, వీపు వాచేలా గాయాలు
- 'చైతన్య' ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి
- సిఐకి డివైఎఫ్ఐ, విద్యార్థి కుటుంబ సభ్యుల ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆలూరు

పాఠశాలలో చదువుతున్న జశ్వంత్ అనే విద్యార్థి చేతి వేలు, వీపు వాచేలా ప్రిన్సిపల్ కొట్టి గాయపరచిన సంఘటన ఆలూరులోని సాయిశ్రీ స్కూల్ పేరుతో చైతన్య స్కూల్‌గా చలామణి అవుతున్న పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... పెద్దహోతూరు గ్రామానికి చెందిన జశ్వంత్ చైతన్య స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాడు. రెండురోజుల క్రితం తోటి విద్యార్థితో తప్పుగా మాట్లాడాడని ప్రిన్సిపల్ రేపల్లె అర్చన బండలు తుడిచే కర్రతో చేతి వేలపై, వీపుపై వాచేలా కొట్టడంతో వేలు, వీపు ఎముకలు విరిగాయి. రెండురోజుల క్రితం తమ పిల్లాడు ఆటలాడుతూ ఎక్కడో గాయపడి ఉంటాడని తల్లిదండ్రులు భావించారు. జశ్వంత్ గురువారం స్కూల్‌కు వెళ్లనని మారం చేయడంతో విషయం బయటికి పొక్కింది. తండ్రి భాస్కర్, కుటుంసభ్యులు లేపాక్షి, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ సహకారంతో ప్రిన్సిపల్‌ను కలిశారు. ఈ విషయంపై డివైఎఫ్ఐ నాయకులు, కుటుంబ సభ్యులు మాట్లాడగా... 'నేను కొట్టలేదు. అబ్బాయితో మీరే చెప్పిస్తున్నార'ని నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో డివైఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలోపు మీడియా రావడంతో ప్రిన్సిపల్ రేపల్లె అర్చన, ఎఒ రామిరెడ్డి పైఅంతస్తులోకి వెళ్లి కూర్చున్నారు. వివరణ ఇవ్వాలని ఉపాధ్యాయులతో సమాచారం పంపినప్పటికీ స్పందించలేదు. కుటుంబ సభ్యులు, డివైఎఫ్ఐ నాయకులు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ప్రిన్సిపల్, యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు.

ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి
- డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా

విద్యార్థిపై దాడి చేసిన చైతన్య స్కూల్ ప్రిన్సిపల్, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా డిమాండ్ చేశారు. పట్టణంలో సాయిశ్రీ స్కూల్‌ను కార్పొరేట్ విద్యాసంస్థ అయిన చైతన్య స్కూల్ యాజమాన్యం నడుపుతూ ఫీజులు పేరుతో భారీగా వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోచేసుకుంటున్నారని విమర్శించారు. వేరే ప్రయివేట్ స్కూల్ అయినా కార్పొరేట్ స్కూల్ పేరుతో నడుపుతున్న చైతన్య స్కూల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేస్తున్న కుటుంబ సభ్యులు, డివైఎఫ్ఐ నాయకులు

రాఘవేంద్రుని సన్నిధిలో భక్తుల కోలాహలం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో భక్తుల కోలాహలం నెలకొంది. గురువారం రాఘవేంద్రుని దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు మంత్రాలయం చేరుకున్నారు. గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు శ్రీమఠం దివాన్ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి వేద మంత్రాలు, మంగళ వాయిధ్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామి వారికి ఊయల సేవ చేసి, పల్లకోత్సవం చేయించిన భక్తులతో సేవ చేయించారు.

రాఘవేంద్రుని సన్నిధిలో సీతారామిరెడ్డి

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి గురువారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రిటైర్డ్ తహశీల్దార్ వర్మ, ఎస్ఐ గోపినాథ్, ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, వైసిపి నాయకులు వడ్డె నారాయణ, వీరేష్, రామాంజనేయులు, సున్నం రామయ్య ఉన్నారు.

ఆలయంలో ఉన్న సీతారామిరెడ్డి

అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం

- ప్రజా సేవకుడు ఎల్లార్తి మల్లికార్జున

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి అధిష్టానం ఆదేశిస్తే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని ప్రజా సేవకుడు ఎల్లార్తి మల్లికార్జున తెలిపారు. గురువారం ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 25 ఏళ్లుగా ఆలూరులో టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా వివిధ సామాజికవర్గాలకు చెందినవారు పోటీ చేశారని తెలిపారు. ఈసారి బోయ సామాజిక వర్గానికి సీటు కేటాయించాలని కోరారు. 20 ఏళ్లుగా టిడిపిలో పని చేశానని, బోయ సామాజిక వర్గానికి చెందిన తనకు సీటు కేటాయించాలని తెలిపారు. టిడిపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను సమన్వయం చేసుకుని 30 వేల మెజారిటీతో గెలుపొంది చంద్రబాబుకు బహుమతిగా ఇస్తానని చెప్పారు. నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని అని, చంద్రబాబు చొరవతో వేదవతి, నగరడోన రిజర్వాయర్లను పూర్తి చేసి సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం, జింకల నుంచి పంటలను కాపాడుకొనేందుకు జింకల పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. విద్యా, ఉపాధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. అర్జున్, తిమ్మప్ప, జిపి.మాబాష, రవి, చంద్ర, భీమలింగ పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున

IN THE COURT OF THE 2ND ADDITIONAL DISTRICT JUDGE:: ADONI
A.S NO. 8/2023

Between:-
M/s Shriram Raghavendra Chits (Pvt) Ltd Adoni Branch R/by its Foreman/Manager. ...Appellant
Vs
K.Suresh Kumar (died) by L.R's & others ...Respondents

To the Respondent No :: 4.
Mohammed Nasheed S/o Mohammed Younus H.No 2/534, Postal Colony, Adoni

The above named Appellant filed the above appeal against the decree and judgment in O.S 249/2014 on the file of Senior Civil Judge Adoni against you and others. The above case is posted to 05.03.2024 at 10.30A.M. for your appearance and you can appear before the above said court either in person or through Advocate otherwise the matter will be decided exparte.

M.Sreedhar Reddy,
M.Satyasri,
Advocates for Appellant
Adoni.
Phone No 9441263921

నగదు అవార్డు పురస్కారాలు అందుకున్న వాలంటీర్లతో జిల్లా కలెక్టర్ తదితరులు

కార్మిక, కర్షక వ్యతిరేక

విధానాలపై పోరు

- నేడు కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ - వామపక్షాలు, పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/నంద్యాల కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరు సాగనుంది. శుక్రవారం కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ సమ్మెకు సిపిఎం, సిపిఐతో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి....

కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10 సంవత్సరాలు పూర్తైంది. రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయి. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయి. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తోంది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతోంది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతోంది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తోంది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తోంది. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తోంది. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తేవాలని ప్రయత్నిస్తోంది. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర మొత్తం ఉత్పత్తి ఖర్చులు మరియు కుటుంబ శ్రమ విలువ పైన 50 శాతం ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, 3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘ కాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండును పట్టించుకోవడం లేదు. హక్కులకై పోరాడే వారిపై ఉపా లాంటి చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ ఒక్క కార్మికులు, ఉద్యోగుల సమస్యను పరిష్కరించడంలేదు. 50 లక్షల మందికి పైగా పనిచేసే షెడ్యూల్డ్ పరిశ్రమలు, సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనాలను సవరించడం లేదు. కార్మికుల సమస్యల పై చేస్తున్న ఆందోళనలను అణిచివేస్తోంది. కార్మికుల వేతనాలు, ఉద్యోగభద్రత, సామాజిక భద్రతలను పట్టించుకోవడం లేదు. కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్న కోరికకు విలువ ఇవ్వడంలేదు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న చట్టాలను ఖాతరు చెయ్యటం లేదు. ఈ కార్మిక, కర్షక ప్రభుత్వాల విధానాలపై కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ సమ్మెకు సిపిఎం, సిపిఐతో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి. బంద్ సందర్భంగా నంద్యాల పట్టణంలో టెక్కె మార్కెట్ యార్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రదర్శనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. బంద్ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోల బంద్ నిర్వహించనున్నారు. లారీలు, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు కూడా నిలిపివేయనున్నారు. సమ్మె జయప్రదం కోసం ఇప్పటికే సన్నాహక సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

స్కీమ్ వర్కర్లకు 26 వేల వేతనం ఇవ్వాలి. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు సివిల్ కోడ్లను రద్దు చేసి 44 లేబర్ చట్టాలను అమలు చేయాలి. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. డ్రైవర్లకు ఇబ్బంది కలిగించే హిట్ రైడ్ చట్టాన్ని రద్దు చేయాలి. కార్మికుల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ఆటో కార్మికులకు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని శుక్రవారం నిర్వహించే కార్మిక, కర్షక గ్రామీణ బంద్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి.

- యేసురత్నం, సిఐటియు జిల్లా అధ్యక్షులు.

సమగ్ర పంటల బీమా అమలు చేయాలి

స్వామినాథన్ కమిటి సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలకై పార్లమెంటులో చట్టం చేయాలి. రైతుల రుణాలు మాఫీ చేయాలి, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలి, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలి. వ్యవసాయానికి ఉచిత కరెంటును కొనసాగించాలి. భూహక్కుల చట్టంను ఉపసంహరించాలి. సమగ్ర పంటల బీమా అమలు చేయాలి. జిల్లాలో ఎత్తిపోతల పథకాల ద్వారా మెట్ట భూములన్నింటికి సాగునీరు ఇవ్వాలి. ఎత్తిపోతల పథకాల అమలు ప్రభుత్వమే చేపట్టాలి. హైవే రోడ్లకు, సోలార్ ప్రాజెక్టులకు రైతుల అంగీకారంతో భూసేకరణ చేయాలి. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి. చిన్న, సన్నకారు రైతులందరికి నెలకు రూ.10వేలు పింఛన్ ఇవ్వాలి.

- రాజశేఖర్, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

8,842 మందికి
ఉత్తమ వాలంటీర్ పురస్కారాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు రూ.13.62 కోట్ల నగదు పురస్కారాలు అందించామని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివా లయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రధానం చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ అబుల్ కలాం, కేడిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డీఎల్ డిఓ కల్యాణి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లు తది తరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా 8,842 మంది వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 33 మందికి సేవా వజ్ర, 174 మందికి సేవా రత్న, 8635 మందికి సేవా మిత్ర మొత్తం 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అవినీతికి తావు లేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండడం, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం తదితర అంశాలలో పనితీరును ప్రామాణికంగా తీసుకొని అవార్డులకు ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలా వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం అభినందించడం హర్షనీయమన్నారు. ఈ ఏడాది సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను సన్మానించి అవార్డులను ప్రధానం చేశారు.

నంద్యాల కలెక్టరేట్ : తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఉద్యోగులు

అధ్వానంగా చిన్న చెరువు కట్ట రహదారి

- ప్రమాదకరంగా కట్ట మీద ప్రయాణం- ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు - నిద్రావస్తాలో ఆర్ అండ్ బి అధికారులు

మెట్లు వలె ఉన్నచెరువు కట్టపై రహదారి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల చిన్న చెరువు కట్టపై ప్రతి రోజూ వివిధ రకాల వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. చెరువు కట్టపై రహదారి సరిగా లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నంద్యాల జిల్లా అయిందన్న మాటే గానీ రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామీణ ప్రాంతాల నుండి పనులకు ఆటోలలో, వివిధ పనుల మీద ద్విచక్ర వాహనాలపై నంద్యాల పట్టణానికి వచ్చి వెళ్లే వారికి నంద్యాల చిన్న చెరువు కట్టపై ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. నంద్యాల నుండి ఆత్మకూరు వైపు వెళ్ళాలంటే చెరువు కట్ట మీదుగానే వెళ్లాలి. చెరువు కట్టపైకి వెళ్ళగానే ఎడమ పక్క రోడ్డు అంతా కృంగిపోయి స్టెప్పలు స్టెప్పులుగా ఉంది. ఇది దారేనా...? లేక మెట్లా..? అనే సందేహం కలుగుతుంది. ప్రజల ప్రాణాలకు భద్రత లేని ఈ రహదారిలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని, ఏ ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి రోజు దినదిన గండంగా ప్రజలు చెరువు కట్ట రహదారిపై ప్రయాణం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర వీడి కట్ట మీద కుంగిన రోడ్డు బాగు చేసి, రహదారిని వెడల్పు చేయాలని, సూచికలు ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

కట్ట మీద రహదారిపై వెళ్ళాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాసిందే..! కట్ట మీద ఒక పక్క గతంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కంకర చిప్స్ పరిచారు. ఆ కంకర చిప్స్ అంతా అక్కడక్కడ జారీ తార్ రోడ్డుపైకి చేరింది. మరో పక్క రోడ్డు కృంగి మల్లెలమ్మ దేవాలయం దగ్గర దారి అధ్వానస్థితిలో ఉంది. దీంతో పెద్ద వాహనాలు ఎదురు పడ్డప్పుడు ఎడమ పక్కయితే గుంతలు తప్పించబోయి, కుడి పక్క అయితే కంకర చిప్స్‌లో బైక్ స్కిడ్ అయ్యి ఎంతో మంది ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు ఫ్యామిలితో, పిల్లలతో ప్రయాణించే ద్విచక్ర వాహనాదారులు కింద పడి గాయలపాలై ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధ్వానమైన రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

చెరువు కట్ట మీద నుండి వెళ్లాలంటే భయమేస్తుంది

నేను గౌండా పని కోసం ప్రతి రోజు నంద్యాల పట్టణానికి వస్తుంటాను. పట్టణంలో గౌండా పని చేసుకొని జీవనం సాగిస్తుంటాను. ఒక్కోసారి పనులు ముగించుకొని వచ్చే సరికి చీకటి పడుతుంది. ఆ సమయంలో నంద్యాల నుండి ఇంటికి వెళ్ళేటప్పుడు చెరువు కట్ట మీద నుండే వెళ్ళాలి. రాత్రి పూట ఈ దారిలో ప్రయాణమంటే భయం వేస్తుంది. రోడ్డు కుంగి స్టెప్పులు, స్టెప్పులుగా ఉంటుంది. చీకట్లో వెహికల్ అదుపు తప్పి పడిపోయి ఎక్కడ కాళ్లు, చేతులు విరుగుతాయోనని భయమేస్తుంది.

హుస్సేన్, ద్విచక్ర వాహనదారుడు, బండిఆత్మ కూరు.

రోడ్డు బాగు చేసి ప్రాణాలు కాపాడండి

గతంలో ఇదే కట్టపై స్కూల్ నుండి ఇంటికి వస్తూ నా తమ్ముడి కూతురు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయింది. కట్టపై దారి సరిగా లేక చాలా మంది ద్విచక్ర వాహన దారులు పడి గాయపడ్డారు. వచ్చేది శివ రాత్రి పండుగ కాబట్టి శ్రీశైలం నుండి మహానంది పుణ్య క్షేత్రాలకు ఈ కట్టపై నుండే వెళ్ళాలి. పుణ్య క్షేత్రాలు దర్శించాడానికి ఎంతో మంది భక్తులు ఇతర ప్రాంతాల నుండి వస్తుంటారు. ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరగకముందే అధికారులు రోడ్డు బాగు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి.

ఎన్.జయన్న, బిల్లాలాపురం గ్రామం, నంద్యాల మండలం.

27లోగా సమస్యలు పరిష్కరించాలి

ఎపి జెఎసి ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 27 లోగా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఏ క్షణంలోనైనా మెరుపు సమ్మెలోకి వెళ్తామని ఏపీ ఎన్జీవో పట్టణ అధ్యక్షులు, ఏపీ జెఎసి చైర్మన్ టి మణి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా గురువారం నంద్యాల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట జేఏసీ చైర్మన్ టి మని శేఖర్ రెడ్డి అధ్యక్షతన భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా మణిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి ఉద్యోగులకు రావలసిన పిఆర్సి అరియర్స్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా తాత్కాలిక భృతిని 30 శాతం ఇవ్వాలని పిఆర్సి కమిషన్ తొందరగా రిపోర్టు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఉద్యోగులపై భౌతిక దాడులను అరికట్టాలన్నారు. పాదయాత్రలో జగన్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా సిపిఎస్‌ను తక్షణమే రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని లేకుంటే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిపిఎఫ్ ఏపీజి ఎల్ఐ సరెండర్ లీవ్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 27 తేదీ చలో విజయవాడ కార్య క్రమాన్ని భారీ ఎత్తున చేపడుతామని హెచ్చరించారు. 27వ తేదీ తర్వాత ఏ క్షణంలోనైనా మెరుపు సమ్మె చేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో ముఖాముఖి చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వాళ్ళ అభిమానాన్ని చూరగొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సెక్రెటరీ సిహెచ్ హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బ రాయుడు, నర్సారెడ్డి, నాగరాజు, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు గోవిందు, ఎల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.

మిగతా 6వ పేజీలో...

'రాజధాని ఫైల్స్' నిలిపివేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అమరావతి రాజధాని రైతుల పోరాట దృశ్యాలు ఆ రాజధాని సినిమాలో ఉన్నాయని నెపంతో గురువారం విడుదలైన రాజధాని సినిమాను రాజ్ థియేటర్లో ప్రదర్శించకుండా పోలీసులు నిలిపివేశారు. రెండు సంవత్సరాల నుండి అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులు రాజధానిని అమరావతిలోనే ఉంచాలని ఇతర ప్రాంతాలకు తరలించవద్దని 1000 రోజులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం అందరికి తెలిసిందే.. అయితే ఈ పోరాటాన్ని ఆసరాగా చేసుకుని రాజధాని పరిస్థితి మీద ఓ సినిమా తీశారు. ఈ సినిమాలో మొత్తం అమరావతి రాజధానికి సంబంధించిన దృశ్యాలు ఉండడం పోరాటాల దృశ్యాలను దర్శకుడు చిత్రీకరించడం సినిమాలో ఉండడంతో వైసీపీ ప్రభుత్వం రాజధాని సినిమాను నిలిపివేయాలని రాష్ట్రంలో ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. నేపథ్యంలోనే నం ద్యాల పోలీసులు గురువారం రాజ్థియేటర్ వద్దకు వచ్చి ఈ సినిమాకు సంభందించి కోర్ట్‌లో కేసు నడుస్తుందని చెప్పి నంద్యాలలోని రాజ్ థియేటర్లో 'రాజధాని ఫైల్స్' సినిమాను నిలిపివేయించారు. దీంతో అభిమానులకు పోలీస్‌లకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. టికెట్లు తీసుకోకముందుకే ప్రకటిస్తే వెళ్లే వాళ్ళం కదా అని ప్రేక్షకులు పోలీసులతో వాదనకు దిగారు.



చెక్కును అందజేస్తున్న మంత్రి బుగ్గన

సిఎం రిలీఫ్ చెక్కు అందజేసిన మంత్రి

ప్రజాశక్తి - బేతంచెర్ల

డోన్ మండలం ఆవుల దొడ్డి గ్రామానికి చెందిన మద్దిలేటి కుమారుడు రాజు జన్యు సంబంధమైన కండరాల క్షేత వ్యాధితో బాధపడుతు మెరుగైన వైద్యం కోసం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రూ.పది లక్షల ఆర్థిక సాయంను సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందజేశారు. ఈ మేరకు గురువారం నాడు వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నందు బాధితుడు తండ్రి మద్దిలేటికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెక్కును అందజేశారు. బాధితుడి తండ్రి మద్దిలేటి కృతజ్ఞతలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నాగభూషణం రెడ్డి, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతారామ చంద్రుడు, ఉర్దూ అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ మూర్తి జావలి, వెంకటేశ్వర్లు, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలను వ్యతిరేకించండి

- దేశవ్యాప్త నిరసన ఉద్యమాన్ని జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

ఆత్మకూరు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి ఆత్మకూరు

మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాపిత నిరసనోద్యమానికి సంయుక్త కిసాన్ మోర్చా రైతు సం ఘాల ఐక్యవేదిక, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు ఇచ్చాయని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు రణధీర్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, రైతు సంఘం మండల అధ్యక్షులు మా బాషలు అన్నారు. గురువారం పట్టణంలో గ్రామీణ బంద్, దేశవ్యాప్త నిరసన ఉద్యమాని జయప్రదం చేయాలని ద్విచక్ర వాహనల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాల రాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, కనీస వేతనం రూ.600 ఇస్తూ, 200 రోజులు పని కల్పించాలన్నారు. పట్టణ పేదలకు అమలు చేయాలన్నారు. రైతులు, కౌలు రైతుల రుణాలు మాఫీ చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాల న్నారు. కేంద్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులలో లక్ష కోట్లు ఖర్చు చేయకుండా ఖాజానాకు తిరిగి జమ చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16వ తేది దేశావ్యాప్త నిరసనోద్యమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయకార్మికులు, ప్రజలు,పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిఐటీయు నాయకులు ఇస్మాయిల్, సురేంద్ర, అంబయ్య, సద్దాం, ముర్తుజా, రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం : రవాణా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, దోపిడీ విధానాల నుండి పోరాటాల ద్వారా కాపాడుకుందామని, డ్రైవర్లను జైళ్లకు పంపే హిట్ అండ్ రన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 16న నంద్యాల జిల్లా వ్యాప్తంగా జరిగే ఆటోల బంద్‌ని జయప్రదం చేయాలని సిఐటియు పాణ్యం మండల కార్యదర్శి కె.భాస్కర్ కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఆటో స్టాండ్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఆటో యూనియన్ నాయకులు తిరుమలేశు, సుబ్బరాయుడు, నాగరాజు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు : నేడు జరిగే గ్రామీణ బంధనం విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు రాజు కోరారు. ఉపాధి హామీ కూలీలతో వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, వివోఏలు, పాఠశాలలో వంట ఏజెన్సీలు, పారిశుధ్య కార్మికులు పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీశైలం ప్రాజెక్ట్ : నేడు జరిగే దేశ వ్యాప్త బంద్‌కు మండల పరిధిలోనే అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని అఖిలపక్షం నాయకులు సుండిపెంట కాలనీలో బైక్ ర్యాలీని నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి పులి రాజు, సిఐటియు నాయకులు డి. నాగరాజు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు ఆశీర్వాదం, ఐఎఫ్‌టియు నాయకులు పి.మల్లికార్జున, వై.శీను, సిపిఎం, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

పాణ్యం : ప్రచారం చేస్తున్న నాయకులు

బండి ఆత్మకూరు : మాట్లాడుతున్న నాయకులు

మున్సిపల్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు ఇవ్వాలి

- చైర్మన్, కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్టు కార్మికులకు(ఆప్కాస్) స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు అమలు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి పి.వెంకట లింగం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య భాస్కరాచారిలు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగం స్కిల్ ఉద్యోగులకు వేతనాల్లో తేడా లేకుండా చెల్లించని కోరుతూ గురువారం నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాను, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిలను నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ నైపుణ్యం లేని వారితో సమానంగా నైపుణ్యం కలిగిన వారికి వేతనాలు ఇవ్వడం బాధాకరమన్నారు. ఈ పద్ధతి వలన ఈ విభాగం కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవతున్నారని చెప్పారు. ఇంజనీరింగ్ సిబ్బంది 16 రోజుల సమ్మె కారణంగా రాష్ట్ర ప్రభుత్వం స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు నిర్ణయించేందుకు 9 మంది అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను సమర్పించినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ నెల 20లోపు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళనలకు సిద్ధమౌతామని హెచ్చరించారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆటో ఆపి మాట్లాడుతున్న పోలీసులు

'ట్రాఫిక్ నియమాలు పాటించాలి'

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి కోరారు. నంద్యాల టౌన్ డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో 3 టౌన్ సిఐ నరసింహులు ఆధ్వర్యంలో సిబ్బంది సహాయంతో గురువారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న 7 ఆటోలను సీజ్ చేసి నంద్యాల ఆర్టిఓకు అప్పగించారు. ఇలాగే మరొకసారి పట్టుబడితే వారి లైసెన్స్‌ను పూర్తిగా రద్దు చేస్తామని హెచ్చరించారు.

చిరు వ్యాపారికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి.

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన చిరువ్యాపారికి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. నంద్యాల మండలం అయ్యా లూరి మెట్ట గ్రామ వాసి మద్దిలేటి అనే కాపు సోదరుడు చిన్న హోటల్ వ్యాపారం చేసుకునేవాడు రెండు రోజుల క్రితం రాత్రి 8 గంటల సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి హోటల్ లోని వంటసామాన్లు,బట్టలు,డబ్బుమొత్తం బూడిదపాలు అయిపోయాయి. ఈ విషయం అయ్యలూరు మెట్ట వాసి వైశ్య సోదరుడు చల్లా కృష్ణ ద్వారా వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తకు తెలియజేయగా అతను వెంటనే మన నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి బాధితులకు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అదించడమే కాక ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని ఎం ఆర్ఓకు చెప్పారు. బాధితుడు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఓట్ ఫర్ ఓ పి ఎస్ గోడపత్రికలను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఓట్ ఫర్ ఒపిఎస్ గోడ పత్రికలు విడుదల

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎన్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ బదులు జిపిఎస్‌ను అమలు చేయడం సరి కాదన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అవగాహన లేక మాట్లాడాలని అనడం సరికాదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఏప్రిల్‌లో జరగబోయే ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే సిపిఎస్ రద్దు ఎన్నికల మేని ఫెస్టోలో చేరుస్తారో వారికే మా ఓటు, మా కుటుంబ సభ్యుల ఓట్లు అని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ యు,దస్తగిరి, సుంకన్న, కే యం నాగరాజు, చల్లా కృష్ణయ్య, అబ్దుల్ కలీం, అబ్దుల్ షరీఫ్,అబ్దుల్లా, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును పెన్నేర మౌనిక కు అందిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

'సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం'

ప్రజాశక్తి-డోన్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఏపి మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లే రామచంద్రుడు, డోన్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ వైయస్సార్ రఫీలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో డోన్ కొండపేటకు చెందిన పెన్నేర రాజుయాదవ్, సుబ్బలక్ష్మి దంపతుల కుమార్తె పెన్నేర మౌనిక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి మౌనిక అనారోగ్య సమస్యను విన్నపించగా మంత్రి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 5 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేశారని తెలిపారు. గురువారం వైసీపీ కార్యాలయంలో 5 లక్షల రూపాయల చెక్కును ఏపి మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, డోన్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ వైయస్సార్ రఫీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మౌనిక తండ్రి రాజు యాదవ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద నగదు అందించి మా కుమార్తెకు మరో జన్మ అందించారని,బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన సహాయాన్ని ఈ జన్మలో తీర్చుకోలేనిదని అన్నారు. బాధితులకు అండగా నిలబడి భరోసానివ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ రఫీ తనయుడు సమీర్,చాంద్ బాషా,దుబాయ్ శ్రీను,కుమార్,ఆది,షెక్ష తదితరులు పాల్గొన్నారు.

మార్చి 10లోగా లైసెన్సులు తీసుకోవాలి

ప్రజాశక్తి - పాములపాడు

పాల డెయిరీలో వెన్న శాతం, ఘన పదార్థాల శాతాలను నిర్ధారించేందుకు వినియోగించే మిల్క్ అనలైజర్స్, ఎలక్ట్రానిక్ మిల్క్ టెస్టర్‌లకు మార్చి 10వ తేదీలోగా విధిగా లైసెన్సులు తీసుకోవాలని పశువైద్యాధికారి, మిల్క్ ఇన్స్పెక్టర్ డాక్టర్ భాస్కర్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాల సేకరణ, విక్రయాల్లో మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు సరైన పాల ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపి మిల్క్ ప్రొక్యూర్మెంట్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్స్ యాక్ట్ 2023 అమలవుతుందని తెలిపారు. ఈ చట్ట ప్రకారం పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల నిర్వాహకులంతా వాడుతున్న పరికరాలకు విధిగా లైసెన్సులు పొందాలని పేర్కొన్నారు. వివరాలను సమీప పశు వైద్య సిబ్బందికి తెలియజేసి నిర్దేశించిన రుసుం రూ. 1000 చెల్లించి లైసెన్సులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ పొందకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ డైరెక్టర్‌గా విక్రమ్ సింహ నాయక్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలం పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన దుమావత్ విక్రమ్ సింహ నాయక్ వైసిపి రాష్ట్ర ఎస్టి సెల్ జాయింట్ డైరెక్టర్‌గా నియామక మయ్యారు. ఈ మేరకు గురువారం విక్రమ్ సింహ నాయక్ మాట్లాడుతూ శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ కార్యదర్శిగా పార్టీ నియమించిందని, నియోజకవర్గంలో ప్రతి బంజారా కుటుంబాన్ని కలిసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- ఎంఇఒ సుభాన్, సర్పంచి పెరుమాళ్ల శేషన్న

ప్రజాశక్తి - పగిద్యాల

క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంఇఒ సుభాన్, సర్పంచి పెరుమాళ్ళ శేషన్న అన్నారు. గురువారం పగిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56వ ఖోఖో క్రీడా పోటీల క్రీడాకారుల ఎంపికను సర్పంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే క్రీడల్లో పాల్గొనే వారు శారీరక దఢత్వం, మానసిక ఉల్లాసంతో ఉంటారన్నారు. ప్రతి క్రీడాకారుడు ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొంటే విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొని ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు ఉత్సాహాన్ని కలిగిస్తున్న క్రీడాశ్రీ తోకల పీతాంబ రెడ్డిని క్రీడాకారులు, ఉపాధ్యాయ బృందం దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడా పోటీల ఎంపికను ప్రారంభిస్తున్న సర్పంచి శేషన్న

మహా కుంభాభిషేకానికి ప్రత్యేక ఏర్పాట్లు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో నేటి నుండి 21వ తేదీ వరకు జరగనున్న మహా కుంభాభిషేకానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు గురువారం తెలిపారు. ఇఒ మాట్లాడుతూ ప్రధాన ఆలయంలో శివాజీ గోపురం పునర్నిర్మాణం, ఆలయ ప్రాంగణంలో కొన్ని ఉపాలయాల పునరుద్ధరణ, పంచ మఠాలలోని మూడు మఠాల పునరుద్ధరణ, ఆయా ఉపాలయాలలో, మఠాలలో శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ఠ సందర్భంగా ఈ మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహా కుంభాభిషేకంలో నేడు సాయంత్రం నాలుగున్నర గంటల నుండి మత్సంగ్రహనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, అగ్ని మతనం, దేవతా హవనములు, వేద హవనములు, జలాధివాసం, వేద స్వస్తి నీరాజనం మంత్రపుష్ప వంటివి జరిపించబడతాయని తెలిపారు. 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతిరోజు గోపూజ, మండప పూజలు, వేద పారాయణలు, గణపతి, రుద్ర, చండీ పారాయణలు, హోమాలు, వేద హవనములు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 21వ తేదీన ఉదయం 7 గంటలకు శాంతి హోమం, పౌష్టిక హోమం, పూర్ణాహుతి, ఆ తర్వాత ఆలయాలలో యంత్ర ప్రతిష్టలు, శివలింగ నందీశ్వర ప్రతిష్టలు, శివాజీ గోపురంపై సువర్ణ కలశ ప్రతిష్టలు, అనంతరం స్వామి అమ్మ వార్ల ఆలయాల గర్భాలయ విమాన గోపురాలకు, మూలమూర్తులకు ఇతర దేవత మూర్తులకు మహాకుంభాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఆవబృతం గురు వందనం, మహదాశీర్వచనం, వేద సభ నిర్వహిస్తారన్నారు. మహా కుంభాభిషేకానికి ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశామన్నారు.

ప్రముఖులకు మహాకుంభాభిషేక మహోత్సవ ఆహ్వానం

మహా కుంభాభిషేక మహోత్సవానికి రావలసిందిగా పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. ఆహ్వానించిన ప్రముఖులలో నంద్యాల ఎంపీ పూజ బ్రహ్మానంద రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ తదితరులు ఉన్నారు. వీరిని విడివిడిగా దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు ఆదేశాల మేరకు సహాయ కార్య నిర్వహణ అధికారి మల్లికార్జున రెడ్డి, వేద పండితులు ,అర్చకులు కలిసి వేద అశీర్వచనాలు చేసి శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేసి ఆహ్వానించారు.

మహాకుంభాభిషేక మహోత్సవంకు ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

ఉర్దూ పోస్టులన్నీ భర్తీకి కృషి : ఎమ్మెల్సీ

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నంద్యాల

కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్టులన్నీ డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయుటకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇసాక్ బాష ఉర్దూ నిరుద్యోగ విద్యార్థులకు హామీ ఇచ్చారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు, షమీంబాను, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజాద్ షరీఫ్ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024లో ఖాళీగా ఉన్న 96 పోస్టులను భర్తీ చేయుటకు, జిల్లాలో బ్యాక్ లాక్ ఉన్న పోస్టులను డి రిజర్వ్ చేసి జనరల్ కేటగిరి ఉర్దూ విద్యార్థులతోనే డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయాలని ఎమ్మెల్సీని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భముగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా వెంటనే స్పందించి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారితో చరవాని ద్వారా కర్నూలు జిల్లాలో ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్టులు అన్ని భర్తీ చేయుటకు, బ్యాక్లాగ్ ఉన్న ఉర్దూ పోస్టులను డీ. రిజర్వ్ చేసి జనరల్ కేటీగిరి ఉర్దూ విద్యార్థులతో భర్తీ చేసేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించగా ఈ సమస్య పరిష్కారానికి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి దృష్టికి వ్రాత పూర్వకంగా తీసుకెళ్లానని కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జొయ ఉర్దూ కోచింగ్ గౌరవ అధ్యక్షులు సి. ఫజ్లూర్ రహమాన్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఎండి. ఇబ్రహీం, ఫయాజ్ అలి, జమాల్ బాష, మస్తాన్ వలి, హుస్సేన్ బాష, డి. ఎస్.సి 2024 ఉర్దూ నిరుద్యోగ విద్యార్థులు ఎండి. ఇక్బాల్, నవాజ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

- రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు డిఎస్ హబీబుల్లా

డీఎస్సీ 2024లో ఉర్దూ నిరుద్యోగ్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలుస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డిఎస్ హబీబుల్లా హామీ ఇచ్చారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు షమీం బాను జిల్లా ప్రధాన కార్యదర్శి అంజద్ షరీఫ్ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024 ఉర్దూ నిరుద్యోగ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డిఎస్ హబీబుల్లా కార్యాలయంలో డిఎస్ హబీబుల్లాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 400 ఉర్దూ పోస్టులు ఖాళీగా ఉన్న డీఎస్సీ 2024లో 134 ఉర్దూ పోస్టులను మాత్రమే చూపించడము, దాదాపు అన్ని పోస్టులు బ్యాక్‌లాగ్‌లో ఉంచడం బాధాకరం అన్నారు. బ్యాక్‌లాగ్‌గా ఉన్న పోస్టులన్నీ డి రిజర్వ్ చేసి, జనరల్ కేటగిరి ఉర్దూ విద్యార్థుల ద్వారా భర్తీ చేయుటకు, ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్టులన్నీ 2024 డీఎస్సీ ద్వారానే భర్తీ చేయుటకు తమ సహాయ సహకారాలు అందించాలని జోయా ఉర్దూ కోచింగ్ గౌరవ అధ్యక్షులు సి. ఫజ్లూర్ రహమాన్ ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసి యేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్ హబీబుల్లా మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉర్దూ భాషను రెండోవ అధికారి భాషగా ఆమోదించారని మైనార్టీల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ముందు ఉంటారని తెలియజేస్తూ రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్టులన్నీ భర్తీ చేయుటకు, ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ ఉర్దూ పోస్టులన్నీ డి. రిజర్వ్ చేసి జనరల్ క్యాటగిరి ఉర్దూ విద్యార్థులతో భర్తీ చేయుటకు రాతపూర్వకముగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం ఫయాజ్ అలీ జమాల్ బాష, హుస్సేన్ భాష, మస్తాన్వలి, డీఎస్సీ 2024 ఉర్దూ విద్యార్థులు మహమ్మద్ ఇక్బాల్ నవాజ్ బాష ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

హాబిబుల్లా కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నంద్యాలలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో గత నెల 20, 21 తేదీలలో 37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీల్లో ఆళ్లగడ్డ పట్టణంలోని అరుణోదయ యుపి స్కూల్‌లో ఐదవ తరగతి విద్యార్థిని పి. ఐనియా జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్, రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే రెండవ తరగతి చదువుతున్న పి.అయానా అనే విద్యార్థినీ కాంస్య మెడల్, ఒకటవ తరగతి చదువుతున్న పి.అజీనా గోల్డ్ మెడల్ సాధించారు. ముగ్గురు బాలికలు మౌలానా అబ్దుల్ అజీజ్ కుమార్తెలు. ఈ ముగ్గురు విద్యార్థినిలు ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ సాదిక్ హజరత్ మనవరాళ్లు. స్థానిక పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ మరియు అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ బాష ఆధ్వర్యంలో ప్రభుత్వ హెడ్మాస్టర్ మహబూబ్ బాషా, విద్యార్థుల తండ్రి మౌలానా అబ్దుల్ అజీజ్, మతపెద్ద మొహమ్మద్ జాఫర్ సాదిక్, హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ విద్యార్థినిలను అభినంది ంచారు. ఈ సందర్భంగా విజేతలకు తైక్వాండో జనరల్ సెక్రెటరీ ఎల్. టి చంద్రమౌళి మెడల్స్ సర్టిఫికెట్స్ జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అమీర్ బాష శిక్షణ ఇచ్చిన గురువుని శాలువ వేసి పూలమాలతో సన్మానం చేశారు.

విద్యార్థినిలకు మెమొంటోలు ఇచ్చి సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా సుబ్రమణ్య స్వామి కల్యాణ్యం

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బా రాయుడు స్వామి సన్నిధిలో సుబ్రమణ్య షష్ఠి సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు స్వామి వారి కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలివచ్చారు. ఈఓ రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ కిట్టయ్య స్వామి,నందివర్గం యస్ ఐ తిరుపాలు,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ వాసు

చంద్రబాబుకు శ్రీశైల మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సిపి తిమ్మారెడ్డి మనవడు కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు చింతకుంట శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడలోని చంద్రబాబు నివాసంలో చంద్రబాబును కలిసి తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆయనను పార్టీలోకి స్వాగతించి టిడిపి కండువా కప్పారు. జాతీయ తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్యక్షులు అచ్చన్నాయుడుల సమక్షం లో తెదేపాలో చేరడం జరిగింది. చంద్రబాబుకు శ్రీశైల మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందజేశారు. కాగా గత 20 సంవత్సరాల నుంచి వాసు కుటుంబం గంగుల కుటుంబంతో ప్రయాణం చేసి వారి గెలుపులో కీలకపాత్ర వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాసు వైకాపాను వీడి టిడిపిలో చేరడం నియోజకవర్గంలో వైకాపాకు పెద్ద దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వాసు టిడిపిలో చేరడం ఎంతో ప్రయో జనకరంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, ఏరాసు ప్రతాపరెడ్డి, ప్రముఖ బిల్డర్ రాఘవ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా చింత కుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రమంతా తెలుగుదేశం గాలివీస్తోందని రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఆళ్లగడ్డలో తెదేపా గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఆత్మకూరు: నిరసన తెలుపుతున్న దృశ్యం

మాట్లాడుతున్న ఏపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి

27లోగా సమస్యలు పరిష్కరించాలి

5వ పేజీ తరువాయి..

ఆత్మకూరు: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు తాలూకా తహసిల్దార్ కార్యాలయము వద్ద ఏపీ జెఎసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తాలూకా చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అనేక పర్యాయాలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ స్పందించకపోవడంతో జేఏసీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నా మన్నారు. మధ్యంతర భృతి సాధించేవరకు ఈ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉపాధ్యాయ నాయకులు జనార్ధన్ఏపీ ఎన్జీవో తాలూకా కార్యదర్శి సాజిద్ బాష, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు అచ్చయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, ఎన్జీవో సంఘ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : పెన్షనర్ల డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 17న తలపెట్టిన తాలూకా స్థాయి ధర్నాల విజయ వంతం చేయాలని ఏపీజేఏసీ బనగానపల్లె తాలూకా కన్వీనర్లు ఎన్జీవో అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి. మాధవస్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాలూకా స్థాయిలో జరిగే ధర్నాకు ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు.

కోకన్వీనర్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సత్య ప్రకాష్, ఏపీటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎం. మధుసూదన్ రావు, ఎన్జీవో తాలూకా కార్యదర్శి అల్తాఫ్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు దాదా బాషా, ఎస్టియు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆయా గ్రామాలలోనీ పోలింగ్ కేంద్రాలను పరిసరాలను ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే పోలింగ్ కేంద్రాలైన ఆలమూరు ఉన్నత పాఠశాల, హరి నగరం, చిత్రేనిపల్లి ,ముకుందాపురం గ్రామాల లోని పాఠశాలలలోని పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు త్రాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు, పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించి నివేదికలను తయారుచేసి తహసీల్దారు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈయన వెంట రుద్రవరం పోలీసులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలిస్తున్న ఈవోపీఆర్డి

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయదము ఏమనగా నా క్లయింటు మేకల బీబీ, భర్త. హుసైన్ వలి, వయస్సు 44 సం.లు. ప్రస్తుత నివాసం. ఇంటి నం.3-13-127, కుద్బా స్ట్రీట్, ఆళ్లగడ్డ టౌన్ & మండలం, నంద్యాల జిల్లా. నా క్లయింట్ ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్డ్ చేసుకున్న ఆస్థి దాన సెటిల్మెంట్ దస్తావేజు నం.519/2024 కు సంబందిచిన లింకు విక్రయ దస్తావేజు నం. 24/2020 ను తీసుకోని ఆళ్లగడ్డ బస్టాండ్ కు పోవుచుండగా మార్గ మద్యలో పడిపోయినవి. వెతికిన దొరకలేదు మరియు 05-02-2024 వ తేదిన ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ లో కంప్లెంట్ కూడా చేసినది. ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నం. 24/2020 పోయినవి. ఎవరికైన దొరికినచో పై చిరునామాకు తెలుపగలరు. మరియు సదరు సమాచారమునకు సంబంధించి ఎవరైనా ఆక్షేపణలు/హక్కులు ఉన్న యెడల క్రింద తెలిపిన అడ్రసుకు 7 రోజుల లోపల తెలియజేయ గలరు. లేనియెడల ఎటువంటి అక్షేపనలు లేవని భావించబడును.

యస్.రహంతుల్లా, B.A., L.L.B.,
అడ్వకేట్,
నంద్యాల
Cell No : 9703451194

భవిష్యత్తు గ్యారెంటీలో టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని 12వ వార్డులో వార్డు ఇన్చార్జ్ గుత్తినరసింహులు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథ కాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి అధి కారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వీధి నాటకాల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని యు.బొల్లవరం,బుక్కాపురం గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, డి పి ఎం అలీ హైదర్ సహకారంతో,నంద్యాల జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, నారాయణ కళాజాత బృందంతో వీధి నాటకాల ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు జమాల్,కందుల వరలక్ష్మమ్మ, బీ ,సీ.హెచ్.వో. హసీనా బీ,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది టి.రాజు ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ కె.టి.చంద్ర శేఖర్ , మీరామ్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరుకి చెందిన వైసిపి నాయకులు టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. మిడుతూరుకు చెందిన బీసన్న, వెంకట్లు, కేశాలు, సురేష్, శ్రీకాంత్, శ్రీరాములు, మధు, శివ, జాను, మద్దిలేటి, మహేంద్ర, హరికష్ణ, సంజన్న తదితరులు దాదాపు 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో శివరామిరెడ్డి, జయ సూర్య, సుభాన్, బాబు సాహెబ్, గట్టురవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన నాయకులు

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No 216/2020

బెక్కం బాల తిమ్మారెడ్డి,
S/o. బాలిరెడ్డి, వయస్సు 60 సంll,
హిందూ, వ్యవసాయం,
H.No.6-14, యాళ్లూరు గ్రామం,
గోస్పాడు మండలం, కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా)
ఆధార్ నెంబర్ 963949867447. ...వాది

V/S

కాల్ల ఆంజనేయులు,
S/O. వెంగన్న, వయసు 50 సంll,
వ్యాపారం, యాళ్లూరు గ్రామం, గోస్పాడు మండలం,
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా)
ఆధార్ నెంబర్. 679672212558. ...ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన నీపై బాకీ వసూలు కోరి దావా దాఖలు చేసి వున్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 23-04-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని మీ వకీల ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనియెడల నీకు పరోక్షంగా దావా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 23-04-2024

B. **నీలకంఠేశ్వరం,**
K. **వెంకటేశ్వర్లు,**
పిటిషనర్ పరం అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No.426/2020 O.S. No.216/2020

బెక్కం బాల తిమ్మారెడ్డి,
S/o. బాలిరెడ్డి,
వయస్సు 60 సంll, హిందూ,
వ్యవసాయం, H.No.6-14,
యాళ్లూరు గ్రామం, గోస్పాడు మండలం,
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా) ...పిటిషనర్/వాది

V/S

కాల్ల ఆంజనేయులు,
S/o.వెంగన్న,
వయసు 50 సంll, వ్యాపారం,
యాళ్లూరు గ్రామం, గోస్పాడు మండలం,
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా)
...రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్ కు ఆర్డర్ 38 రూల్ 5 నోటీసులు

పిటిషనర్ /వాది, రెస్పాండెంట్/ప్రతివాది అయిన నీపై బాకీ వసూలు కోరి నందవరం గ్రామం బనగానపల్లె మండలంలో భూమి సర్వేనెంబర్ 624/6 A.C.1-14 సెంట్లు భూమిని జప్తు కోరి పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున సదరు పిటిషన్లో నీ యొక్క హాజరు నిమిత్తం 23-04-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని మీ వకీల ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను లేనియెడల నీకు పరోక్షంగా పిటిషన్ తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 23-04-2024

B. **నీలకంఠేశ్వరం,**
K. **వెంకటేశ్వర్లు,**
పిటిషనర్ పరం అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.